**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.17-12-2018.**

# మహిళల రక్షణ, భద్రతకు భరోసాగా "స్త్రీ శక్తి" బృందాలు ప్రారంభం

నవ్యాంధ్రలో కీలకమైన నగరమైన విజయవాడలో ప్రజలకు రక్షణ, భద్రత కల్పించి, వారిలో భద్రతా భావాన్ని పెంపొందించేంకు పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.డి. తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఈ మధ్య కాలంలో పోలీస్ శాఖ పలు సంస్థాగతమైన వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ముందుకు వెళ్ళడం జరుగుతోంది. ముఖ్యంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల భద్రత, రక్షణ, సామాజిక సమస్యలు, హక్కుల పరిరక్షణ, సహాయ సమాచారం తదితర పలు అంశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో మహిళలకు మరిన్ని మెరుగైన సేవలు మరియు అందించి అండగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఏపి డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ చొరవతో "స్త్రీ శక్తి" బృందాలను ది. 17.12.2018న ప్రతిష్టాత్మకంగా విజయవాడ నగరంలో తొలిసారి పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి విజయవాడ నగర రహదారులపైకి తీసుకురావడం జరిగింది.

"స్త్రీ శక్తి" బృందాలు మహిళల భద్రత, రక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విద్యుత్ ఆధారిత ఎలక్ట్రిక్ సైకిళ్ళపై గస్తీ నిర్వహిస్తూ మహిళలకు రక్షణ కవచంలా ఈ బృందాలు విధులు నిర్వహిస్తాయి. నీలిరంగు చొక్కా మరియు ఖాకీ ఫ్యాంట్ యూనిఫాం కోడ్‌తో రెండు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారు. ప్రత్యేకించి చురుగ్గా వ్యవహరించే 70 మంది మహిళా సిబ్బందిని ఎంపిక చేసి, ఒక్కో బృందంలో ఏడుగురు మహిళా కానిస్టేబుళ్ళను నియమించడం జరిగింది. పోలీస్ కమీషనరేట్‌లో అన్ని జోన్‌లకు బ్యాటరీ ఆధారిత సైకిళ్ళతో పాటు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఈ బృందాలకు మ్యాన్‌ప్యాక్ (వైర్‌లెస్ సెట్), లాఠీ, బాడీవోర్న్ కెమేరా, పెప్పర్ స్ప్రే, సైబర్ టూల్‌కిట్, ప్రజలకు అవగాహన కలిగించేందుకు మైక్ సమకూర్చడం జరిగింది.

"స్త్రీ శక్తి" బృందాలకు కార్‌డ్రైవింగ్, ఈవ్‌టీజింగ్‌ను కట్టడి చేయడం, స్వీయరక్షణ (సెల్ఫ్‌డిఫెన్స్), యోగా, ఏదైనా సమస్య ఉత్పన్నమైతే చురుగ్గా వ్యవహరించడం, ప్రతికూల పరిస్థితుల్లో సైతం సమయస్ఫూర్తితో వ్యవహరించడం వంటి పలు అంశాల గురించి, అలాగే గస్తీ విధులు నిర్వహించే విధానం, సైబర్ నేరాల పరిశోధన, ఫైర్ ఫైటింగ్, ఏకె 47తో పాటు వివిధ ఆయుధాలు ఉపయోగించే విధానం, యుద్ద విద్యలు, కమ్యునికేషన్ స్కిల్స్ తదితర పలు అంశాలపై ధీటైన శిక్షణ అందించడం జరిగింది.

ముఖ్యంగా కళాశాలలు, బహిరంగా ప్రదేశాలు, బస్‌స్టాపులు, సమస్యాత్మక ప్రదేశాలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, సినిమా థియేటర్లు మరియు రహదారులపై నిఘా పెట్టడం ద్వారా మహిళలను వేధించే వ్యక్తులు, అవమానకరంగా, అసభ్యకరంగా వ్యవహరించే అల్లరిమూకలు, వెకిలి చేష్టలు చేసే ఆకతాయి పోకిరీలను "స్త్రీ శక్తి" బృందాలు గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే కళాశాలలు పాఠశాలల్లో మహిళా సమస్యలు, వాటి పరిష్కారం, విపత్కర పరిస్థితులను ఎలా అధిగమించాలి, మహిళా చట్టాలు తదితర అంశాల గురించి అవగాహన కలిగించి చైతన్య పర్చడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో కూడా "స్త్రీ శక్తి" బృందాలు ముఖ్య పాత్ర పోషిస్తారు.

ది. 17.12.2018న విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.డి. తిరుమలరావు ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో ఎన్ఏపిసి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్ గారు "స్త్రీ శక్తి" 5 కార్తను మరియు 20 బ్యాటరీ సైకిల్ బృందాలను లాంచనంగా జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం డిజిపిగారు శక్తి టీమ్‌లు యార్పటు చేసిన మెకానిజం, రోడ్డు సిగ్నల్స్, డ్రైవింగ్ ప్రికాషన్స్, లాస్ ప్రికాషన్స్ ఉమెన్ అండ్ చైల్డ్ మరియు శక్తి టీమ్ పనిచేయు విదానం వంటి స్టాల్స్‌ను డిజిపి గారు తిలికించడం జరిగింది.

**(మిగతాది తరువాత పేజీలో...)**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్, విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్, అడిషినల్ డిజి లా అండ్ ఆర్డర్ శ్రీ హరీష్‌కుమార్ ఐపిఎస్, అడిషినల్ డిజి సిఐడి శ్రీ అమిత్ గార్గె ఐపిఎస్, కృష్ణా జిల్లా జెడ్.పి చైర్‌ఫర్సన్ శ్రీమతి గద్దె అనురాధ, సిద్దార్ధ కళాశాల డైరెక్టర్ డా॥ విజయలక్ష్మీ, సిద్దార్థా మెడికల్ కళాశాల సైక్యాష్టిట్ డా॥ రాధికా రెడ్డి, వాసవ్యమహిళావండలి శ్రీమతి రెష్మీ, హెల్ప్‌లైన్ శ్రీ రామమోహన రావు మరియు ఇతర అధికారులో హాజరు అయ్యినారు.

ఈ సందర్భంగా డిజిపి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముందుగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలలో ఈ శక్తి టీమ్‌లను ఏర్పాటు చేసి వీరికి 4 నెలలు మహిళా శక్తి టీమ్ వారికి శిక్షణను ఇచ్చి వారికి కార్‌డ్రైవింగ్, ఈవ్‌టీజింగ్‌ను కట్టడి చేయడం, స్విమింగ్, సైబర్‌క్రైమ్, స్వీయరక్షణ (సెల్ఫ్‌డిఫెన్స్), యోగా, ఏదైనా సమస్య ఉత్పన్నమైతే చురుగ్గా వ్యవహరించడం, ప్రతికూల పరిస్థితుల్లో సైతం సమయస్ఫూర్తితో వ్యవహరించడం వంటి పలు అంశాల గురించి, అలాగే గస్తీ విధులు నిర్వహించే విధానం, సైబర్ నేరాల పరిశోధన, ఫైర్ ఫైటింగ్, ఏకె 47తో పాటు వివిధ ఆయుధాలు ఉపయోగించే విధానం, యుద్ధ విద్యలు, కమ్యునికేషన్ స్కిల్స్ తదితర పలు అంశాలపై ధీటైన శిక్షణ అందించడం జరిగింది. విజయవాడ నగరంలో ప్రస్తుతం 5 డివిజన్‌లో 5 కార్లను మరియు 20 బ్యాటరీ సైకల్‌లో స్కూళ్ళు, కళాశాలలు, బస్టాండ్, రైల్వేస్టేషన్‌ల వద్ద వీరు తిరుగుతూ మహిళలకు రక్షణ కల్పిస్తారని, ఈ శక్తి టీమ్‌లను రాష్ట్ర అంతటా కూడా వీటిని తయారు చేయడం జరిగుతుందని ప్రధముగా మహిళలకు సురక్షతంగా రక్షణ కల్పించాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేప్పటడం జరిగింది ”యత్ర నార్యేస్తు ప్యూజంతే రమయంతే తత్రదేవత” ఎక్కడ స్త్రీని గౌరవించ బడుతుందో అక్కడ దేవతలు ఉంటుందని డిజిపి గారు అన్నిరు.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి. తిరుమలరావు ఐపిఎస్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 31 అగస్టు 2018న రాష్ట్ర వ్యాప్తంగా డిజిపి గారి చేతుల మీదుతా చేరువ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు చేరువై వారికి సమస్యలను తీర్చడం మరియు చేరువ మొబైల్ ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాలలో తిరుగుతూ ప్రజలకు సైబర్ నేరాల, నేరాల నియంత్రణ, రోడ్డుప్రమాదాలు, ట్రాఫిక్, ఎల్.హెచ్.యమ్.ఎస్ వంటి వాటి గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని. అదే తరహాలో మహిళా శక్తి టీమ్‌లను ఫైలెట్ ప్రాజెక్ట్‌గా విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో ప్రథమంగా ప్రారంభించడం జరిగిందని, విజయవాడ నగరంలో 70 మంది మహిళా కానిస్టేబుల్‌కు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని విజయవాడలో 5 డివిజన్‌లలో 5 కార్లను మరియు 20 బ్యాటరీ సైకిల్‌ను డిజిపి గారి చేతుల మీదుగా ఈ రోజు ప్రారంభించడం జరిగిందని, వీటి ముఖ్య ఉద్దేశ్యం విజయవాడ నగరంలో స్కూళ్ళు, కళాశాలలు, రైల్వేస్టేషన్ ప్రాంతాలలో తిరుగుతూ మహిళలకు, వృద్దులకు, పిల్లలకు అవగాహన కల్పిస్తూ ప్రజలకు అండగా ఉండి వారికి ఎటువంటి సమస్యలూ రాకుండా చర్యతీసుకోవడం ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని. ఈ శక్తి టీమ్‌లు 7 నుండి 2 గంటల వరకు మరియు 2 గంటల నుండి 9 గంటల వరాకు రెండు షిఫ్టుల్‌గా పనిచేస్తాయని పోలీస్‌కమీషనర్ గారు తెలియజేశారు.

కార్యక్రమానికి విచ్చేసిన వారు మాట్లాడుతూ శక్తి టీమ్‌లు విజయవాడ నగరంలో ఆవిష్కరించడం అనేది ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో సమాజంలో తిరగకలుగుతారని, గౌరవ ముఖ్య మంత్రి వర్యులు మహిళల విషయంలో ప్రతి ఒక్కరు ఆర్ధికంగాను, శారిరకంగా, మానసికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టారని, డ్వాక్రా ఋణాలు ఇవ్వడం ద్వారా మహిళలు స్వయంగా తమ కాళ్ళమీద తాము నిలబడగలిగే ధైర్యాన్ని కల్పించారని, ప్రతి మహిళకు మానసిక శక్తి అవసరమని అది ప్రతి ఒక్కరికి అవసరమని, మనసు శరీరాన్ని వేరు చేయలేమని, అదునిక సమాజంలో సైబర్, ఇంటర్‌నెట్, వాట్సాప్ వాటికి జాగ్రత్తగా ఉండాలని, మహిళ శక్తి అనేది ఎక్కడ ఉన్న మహిళలు ఏరంగంలో చూసిన మహిళలు ముందున్నారని, ఈ శక్తి కార్యక్రమం అభినందనీయం అని, 100 మరియు 112కు ఫోన్ చేస్తే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యలను తీర్చడం జరిగుతుందని, ఈ శక్తి టీమ్‌లు కళాశాలలు, స్కూల్ వద్ద అవగాహన కల్పించడం మంచివిషయమని, ఈ శక్తి టీమ్‌లు 20 రకాల ట్రిక్స్‌తో స్వియ రక్షణ పొందడం జరిగిందని ఈ ట్రిక్స్‌ను ఒక లక్ష మందికి నేర్పాలని, రాష్ట్రంలో మహిళా రవాణ అరికట్టడం జరిగిందని, 2003లో మహిళలు, పిల్లల అక్రమ రవాణాను అరికట్టు చట్టాన్ని తేవడం జరిగిందిని, మహిళా లైంగిక వేధింపులు అరికట్టాలని, దేశంలోనే మన రాష్ట్రం మహిళా రక్షణలో ప్రధమ స్థానంలో ఉండాలని కోరుకున్నారు.

-- xx --